## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి






# ప్రాణాలు పోతున్నాయి

- ఆ పరిశ్రమలపై నిఘ నియంత్రణ ఎక్కడ
- ప్రజల ప్రాణాలను కృంగిపోతున్నాయి
- ప్రజల ఆరోగ్యంపై అశ్రద్ధ వాయిస్తున్న పరిశ్రమ
- ప్రభుత్వ నిబంధనలను ఆ పరిశ్రమకు వర్తించవా
- ఈ పరిశ్రమల పై ప్రభుత్వ చర్యలు ఎక్కడ..!?
- స్థానికులకు అవకాశాలు తక్కువ
- ఉపాధి లేక పరిశ్రమ చుట్టుపక్కల ప్రజలు..!
- పరిశ్రమల గురించి ప్రత్యేకతనం..!
- మిగతా రేపటి సంచికలో..!
- వార్త ఆగదు నిజం దాగదు..!

**భిక్కనూర్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలోనే అతిపెద్ద కెమికల్ పరిశ్రమ ఎంఎస్ఎన్ పెద్ద మల్లారెడ్డి శివారులో కలదు. దీనివలన అయ్యవారిపల్లి, బాగిర్తి పల్లి, ఇస్సన్నపల్లి, కంచర్ల, కాచాపూర్, మొదలైన గ్రామాలు కలుషితపు కోరల్లో పర్యావరణ పరిరక్షణతో కలుషితం అయిపోతున్నాయి.

**ఆ పరిశ్రమల నుండి విష పదార్థాలు..!**

ఈ పరిశ్రమ నుండి వెలువడే కాళ్లుషితకు స్థానిక ప్రజలు నానా అవస్థలు

- మిగతా 2లో..



## రహదారులపై కేజ్‌వీల్ ట్రాక్టర్ల దందా

**- నిబంధనల ఉల్లంఘనతో ధ్వంసమవుతున్న తారు రోడ్లు.**

**-చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.**

- మిగతా 2లో..

బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి) బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కేజ్‌వీల్ (ఇనుప చక్రాలు) ట్రాక్టర్లు రహదారులపై యథేఛగా తిరుగుతూ ప్రజల ప్రాణాలకు, ప్రభుత్వ ఆస్తికి ముప్పుగా మారుతున్నాయి.



## విద్యార్థి ఆత్మహత్య



2 లో

**బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)** నవీపేట్ మండల కేంద్రంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా మోపాల్

# ప్రాణాలు పోతున్నాయి

పడుతున్నారు అంతేగాక అనేక రోగాల బారిన పడుతూ జీవనోపాధికి ఆటంకం కలిగిస్తున్న ఈ యొక్క పరిశ్రమపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు భావిస్తున్నారు. ఈ పరిశ్రమ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు నాడీ వ్యవస్థ, పెరాలసిస్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ లివర్ ఫంక్షన్ లాంటి జబ్బులు ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరికి పరిపాటిక వ్యాపిస్తున్నాయి. వీటిపై ఆరోగ్యశాఖ కు అంతుచిక్కని మైనంగా మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఆసుపత్రిలలో అనేకమంది చికిత్స పొందుకున్న వైనం.

**ఇట్టి కారణం..!**

పరిశ్రమ నుండి వెలువడే వ్యాధి కరక కెమికల్ కు సంబంధించిన వ్యర్థ పదార్థాల వలన పర్యావరణం కాలుష్యమై, అదేవిధంగా గాలిలో వ్యర్థ పదార్థాల వలన స్థానిక ప్రజలకు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని పరిశ్రమ యాజమాన్యం. నిమ్మకు నీరెత్తినట్టు లాభార్జన ధ్యేయంగా స్వలాభం కోసం ఎంతకైనా దిగజారే విధంగా ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నామని చెప్తూ, నిబంధనలను విస్మరించి వ్యతిరేకంగా పరిశ్రమ నడిపిస్తూ ప్రజలను నానా అవస్థలు పెడుతూ అంత చిక్కని రోగాల బారిన పడుతున్న వైనం.

**ఆ యొక్క పరిశ్రమలకు పర్మిషన్లు ఉన్నట్టా..!**

ఆ పరిశ్రమలకు ఆయా ప్రాంతాల్లో ఉన్న ఉన్నత అధికారులు కానీ లేదా గ్రామీణ సర్పంచులు ఏ విధమైన కట్టుబాట్లతో పర్మిషన్లు ఇచ్చారు. ఏ విధమైన పర్మిషన్లు ఇచ్చిన ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజల యొక్క వివారణాత్మక సందేశం తో పాటు ప్రజల యొక్క సమ్మతితో పరిశ్రమలపాల్పిన ఆవశ్యకత ఉంటుంది. కానీ ప్రజలకు తెలియకుండా పరిశ్రమల నెలకొల్పి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఇబ్బందులు పెడుతున్న వైనంకు మూల్యంగా ప్రతి సంవత్సరం కొంతమేర గ్రామాలలో బాధితులకు ఆరోగ్య సంబంధితమైన చికిత్స పరమైన మెరుగైన వైద్యం అందించడం కొరకు వైద్య సేవలను అందించేందుకు సహాయ సహకార చర్యలు తీసుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆ పరిశ్రమలకు లేదా..? ఎక్కడైనా ఆయా గ్రామాలలో ఆ పరిశ్రమలు ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవు ఎందుకు, ఎవరి ప్రలోభం కోసం, ఇలాంటి దుశ్చర్య కారణాలకు పాల్పడుతున్నారు. పట్టించుకునే నాథుడు లేదని ధనార్జన ధ్యేయంగా వివరిస్తున్న ఆ పరశు రాములపై చర్యలు తీసుకున్నట్లు లేనట్టా..?

**స్థానికులకు ఎలాంటి సహకారాలు లేనట్టే..!**

వాస్తవానికి స్థానిక సంస్థలు కానీ లేదా పరిశ్రమలు కానీ ఏర్పాటు చేసే ముందు ప్రజాభిప్రాయ సేకరణ ముఖ్యం, ఈ యొక్క పరిశ్రమలు సేకరించే ముందు ప్రజాభిప్రాయ సేకరణ చేసిన దాఖలాలు లేవు, అయినా పరిశ్రమలు నెలకొల్పారు ఇంతవరకు సమంజసమే అయినా కానీ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల ఆరోగ్య ద ృశ్య చర్యలు తీసుకుంటూ పరిశ్రమను యధావిధిగా సజావుగా నడిపించు కోణాల్సిన బాధ్యత యాజమాన్యాలది.

**ఉద్యోగాల ద ృశ్య స్థానికులకు మొండి చేయి!**

ఈ యొక్క పరిశ్రమలు నెలకొల్పే ముందు స్థానికులకు ముఖ్యంగా చుట్టుపక్కల గ్రామాలకు సైతం ప్రభుత్వ ఆదేశాల మేరకు వల్ల జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అర్హులైన ఆయా కుటుంబాలకు ఆ యొక్క పరిశ్రమలలో సుమారు 30% ఉద్యోగాల కల్పన కల్పించాల్సిన బాధ్యత ఆ పరిశ్రమలది. ఇలాంటిది నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించక స్థానికను లెక్కచేయకుండా వివరిస్తున్న వైనం.

**ఈ తతంగం వెనుక పరిశ్రమల లాభం..!**

స్థానికులకు ఉద్యోగాలు కల్పించక, వారి ఆరోగ్య ద ృశ్య మెరుగైన సేవలు అందించక, వారి లాభాపేక్ష కొరకు గ్రామీణ ప్రాంతాలను పట్టించుకోకుండా వారి కి హెల్త్ ఇన్సూరెన్స్ లేకుండా, లేబర్ కార్డు, పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు సహాయ సహకారాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టకుండా, జీవనోపాధి కొరకు సంక్షేమ పథకాలు నెలకొల్పక, ఇబ్బందులకు ఉరిచేస్తూ ఇష్టానుసారంగా పలుకుబడితో ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి పని చేయించుకోవడం, వెనుక ఆంతర్ ఏమేమిటి స్థానికులకు అవకాశం లేక వలసలు పోతున్న వైనం, ముఖ్యంగా పచ్చులు న్న వైనం, ఈ తతంగం వెనుక స్థానికులకు అవకాశం ఇవ్వక ఇతర రాష్ట్రాల కార్మికులకు అవకాశం కల్పిస్తూ వారికి ఉద్యోగ భద్రత ఎందుకు చేపడుతున్నట్టు, దీనిపైన ఆంతర్యాన్ని ప్రభుత్వం ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి..!**

కొంతమేర స్థానికులకు ఉద్యోగాలు కల్పించిన వారికి సరైన గౌరవ ప్రదమైన ఉద్యోగం లేక పెట్టి చాకిరి లాగా చూడడం. అంతేగాక సరైన పనికి సరైన జీతం ఇవ్వక గ్రామీణ ప్రజానీకాని కి బాధ్యత మరిచి పక్క రాష్ట్రాల కార్మికులను తీసుకొచ్చి వారి పనులను చేయించుకోవడం ఎంతవరకు సమంజసం ఈ యొక్క విషయంపై ప్రభుత్వం స్పందించి స్థానిక న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆ యొక్క పరిశ్రమలపై ప్రభుత్వం అధికారుల నిగా ఉండాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకం రక్షణకు కాంగ్రెస్ ఉద్యమం


కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తీవ్ర దెబ్బతీస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (%జఔజ%) సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగిందని తెలిపారు. కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవనాధారంగా మారిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిందన్నారు. మహాత్ముడి పేరుతో ప్రారంభమైన పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదేనని సమావేశంలో స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

జనవరి 5 నుంచి దేశవ్యాప్త ఆందోళనలు

నిర్ణయం మేరకు జనవరి 5 నుంచి "మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం బచావో" కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా ఆందోళనలు, నిరసనలు, ప్రజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ పేదలు, కూలీలు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించిన ఈ పథకాన్ని బలహీనపరిస్తే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు. ఉపాధి అవకాశాల క్షీణత గ్రామీణ వలసలను పెంచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

పథకం రక్షణే లక్ష్యంగా రాజకీయ పోరాటం

ఈ ఉద్యమం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, ప్రజల హక్కుల కోసం చేపడుతున్న పోరాటమని సీఎం స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన మార్పులను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు




సాగుతుందని పేర్కొన్నారు. ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములవాలని ఆయన పిలుపునిచ్చారు.







# విద్యార్థి ఆత్మహత్య



మండలం బాడ్సి గ్రామానికి చెందిన మేడ్చల్ సూర్య (19) నవీపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్నాడు. చదువు నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్లో నివాసం ఉంటున్న సూర్య, శనివారం సాయంత్రం తన గదిలో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రతిరోజులాగే శనివారం కూడా కళాశాలకు

వెళ్లి తిరిగి వచ్చిన సూర్య, హాస్టల్లో గదిలో ఎవరూ లేని సమయంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్టు తోటి విద్యార్థులు తెలిపారు. కొంతసేపటి తర్వాత గదిలోకి వచ్చిన రూమ్మేట్లు విషయం గమనించి అతడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న నవీపేట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఈ ఘటనతో కళాశాల విద్యార్థులు, హాస్టల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రహదారులపై కేజ్‌వీల్ ట్రాక్టర్ల దందా

పొలాల పనుల కోసం ఉపయోగించాల్సిన ఇనుప చక్రాల ట్రాక్టర్లను తారు రోడ్లపై నడపడంతో రహదారులు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారుతున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులు కొందరి నిర్లక్ష్య వైఖరి కారణంగా అతి తక్కువ కాలంలోనే పాడవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై ఏర్పడుతున్న లోతైన గుంతల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు తిరగకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణను మరింత పెంచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రహదారులు పూర్తిగా పనికిరాకుండా మారతాయని హెచ్చరిస్తున్నారు.



# రాజకీయంగా ఎదుర్కోలేక.. అసత్యపు ఆరోపణలు

## రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనపై అసత్య ప్రచారం చేయడం సిగ్గు చేటు

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు కురుమ సాయిబాబా

**ఎల్లారెడ్డి, డిసెంబర్-27(ప్రజా జ్యోతి)**

తనపై ప్రజల్లో వస్తున్న రాజకీయ ఆదరణను చూసి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఓర్వలేక.. కేవలం రాజకీయ కక్షతోనే ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఎల్లారెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ%ొ% గత నెల 15వ తేదీన సోమార్ పేట్ గ్రామంలో అనుకోకుండా జరిగిన ఘటనను రాజకీయ కోణాన్ని జోడించి కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ నాయకులు పనికట్టుకుని తనపై ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సోమార్ పేట్ ఘటనపై కురుమ సాయిబాబు వివరణ ఇచ్చారు.

**సోమార్ పేట్ ఘటనలో ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం**

ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో బిజెపి, బీఆర్ఎస్ ప్రతిపక్ష నాయకులు కొంతమంది తనను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో అసత్య కథనాలు ప్రచారం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేశారని అన్నారు. ఆఘటన అనుకోకుండా జరిగిన ఘటన అని, ట్రాక్టర్ ప్రమాదానికి తనకు ఎటువంటి సంబంధం లేదని కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడంతో పాటు తనపై రాజకీయ కక్షతో చేసిన నాటకమని అన్నారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులైన మహిళలను కూడా వదలకుండా కేసులో ఇరికిచ్చే ప్రయత్నం చేయడం రాజకీయ దురుద్దేశంతో చేసిన ప్రయత్నమని అన్నారు. ఘటనకు సంబంధించి పోలీసుల విచారణ జరుగుతోందని తాను ఏదైనా తప్పు చేసినట్టు విచారణలో వెల్లడైతే ఏశిక్ష భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



రాజకీయంగా ఎదుర్కోలేక అసత్యపు ఆరోపణలు

ఎల్లారెడ్డి మండలంలోని ప్రజల్లో తనకు వచ్చిన రాజకీయ ఆదరణను చూసి ఓర్వలేక సోమార్ పేట్ ఘటనలో తనను బద్నాం చేస్తున్నారని కురుమ సాయిబాబా ఆరోపించారు. 30 ఏళ్ళుగా తమ కుటుంబం రాజకీయంగా ఉందని, సర్పంచ్ ఎన్నికల్లో సైతం ప్రజలు తమను గెలిపించారని అన్నారు. అతి చిన్న వయసులోనే అధికార పార్టీకి మండల అధ్యక్షుడిగా, ఎమ్మెల్యే మదన్మోహన్ కు అనుచరుడిగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో రాజకీయంగా తనను ఎదుర్కోలేక అసత్యపు ప్రచారాలు చేశారని ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. మండల ప్రజలు ప్రతిపక్షాలు చేసే అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తనపై చేస్తున్న రాజకీయ దాడులను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫంక్షన్ హాల్ పై దుష్ప్రచారం తగదు

**భిక్కనూరు, ప్రజా జ్యోతి:**

ఫంక్షన్ హాల్ పై వస్తున్న ఆరోపణలను స్థానిక ఎస్వీ ఫంక్షన్ హాల్ యాజమాన్యం ఖండించింది. ఈ మేరకు యాజమాని శ్రీరామ్ వెంకటేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా తమ ఫంక్షన్ హాల్ పై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. తమపై కొంతమంది కక్షసాధింపు చర్యల్లో భాగంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రత్యారోపణ చేశారు. ఇటీవలి ఎన్నికల్లో ఓటమి పాలైన వారు తమపై పని గట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తమ ఫంక్షన్ హాల్ చెల్లించాల్సిన పన్నుల గురించి ప్రస్తావించారాని, నియమనిబంధనలు అంటూ మాట్లాడుతున్నారని, తమ ఫంక్షన్ హాల్ ను ఉచితంగా వాడుకున్నపుడు ఈ నిబంధనలు గుర్తుకు రాలేదాని ప్రశ్నించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీలలో పన్నుల విధింపులో తేడా ఉంటుందని పేర్కొన్నారు. పన్ను విధింపులో వ్యత్యాసం గురించి అధికారుల ద ృష్టికి తీసుకెళ్లామని, దీనిపై రివిజన్ చేయాల్సి ఉందన్నారు. ఇంకా ఒకడుగు ముందుకేసి తమను రాజకీయంగా ఎదురుకోలేని వారు తమ వ్యాపారాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నారని, ఇది పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. గ్రామాభివ ృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే గత దశాబ్ద కాలంలో జరిగిన అక్రమాలపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గ్రామాభివ ృద్ధికి కార్పొరేట్ కంపెనీల నుండి వచ్చిన కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు ఏమయ్యాయని, వాటి లెక్కలు ఏమయ్యాయని ప్రశ్నించారు.



గతంలో జరిగిన భూ కబ్జాలు, అక్రమ వెంచర్లు, లంచాల దందాలపై వార్డు సభ్యులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. నాడు జరిగిన అవినీతిని ప్రశ్నించే దమ్ములేని వారు వ్యాపారం చేసుకుంటున్న తమపై నిందలు వేయడం తగదన్నారు.తమ ఎస్వీ ఫంక్షన్ హాల్ చట్టానికి, నిబంధనలకు లోబడి నడుస్తుందని వెంకటేష్ స్పష్టం చేశారు. అధికారులకు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, సాంకేతిక కారణాల వల్ల లోపాలు ఉంటే సరిదిద్దుకుంటామన్నారు. తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదన్నారు. బ్లాక్ మెయిల్ ఎత్తుగడలకు తలొగ్గే ప్రసక్తే లేదన్నారు. తమపై దుష్ప్రచారం కొనసాగిస్తే, సంబంధిత వ్యక్తులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రక్తదానంలో డాక్టర్ బాలు సేవలు అభినందనీయం

**- వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం**

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 27. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హనుమకొండ లో నిర్వహించిన కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం, సమన్వయకర్త నారాయణ లు సన్మానించడం జరిగింది.వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,
18 సంవత్సరాల నుండి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం,రక్తదాన శిబిరాల నిర్వహణ,యువతకు రక్తదానం పై అవగాహన సదస్సులు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించిన మొదటి వ్యక్తిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు. సేవలకు గుర్తింపును ఇచ్చినందుకు కళాశాల యాజమాన్యానికి క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శకావత్,అశోక్,సంతోష్ మరియు అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.



# జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు



**సదాశివనగర్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో గల మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులను సర్పంచ్ యం. శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గైని రాజయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. 1450 గొర్రెలు, 325 మేకలకు నట్టల మందు వేశారు. ఈ అవకాశాన్ని గొర్రెలు,మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి రాంప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అహల్య, సిబ్బంది సాయికుమార్, గోపాల మిత్రలు కాశిరెడ్డి, మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సైకి సన్మానించిన అడవిలింగల్ సర్పంచ్ సంతోష్ కుమార్



**ఎల్లారెడ్డి, డిసెంబర్-27(ప్రజా జ్యోతి)**

నూతనంగా ఎన్నికైన ఎల్లారెడ్డి మండలంలోని అడవిలింగల్ గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ సల్మాన్ తో పాటు గ్రామస్తులు ఎల్లారెడ్డి ఎస్ఐ బోజ్జ మహేష్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలలతో సన్మానించారు. ఈ సందరరేగా సర్పంచ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ అధికారులు నిరంతరం సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పోలీస్%--%ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం గ్రామ అభివ ృద్ధికి దోహదపడుతుందన్నారు.
ఎస్సై మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు. అనంతరం ఎల్లారెడ్డి ఎంపీడీవో తహేర బేగంకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ సాల్మన్ గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్ఐలను కలిసిన నూతన సర్పంచులు

**సదాశివనగర్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల సర్పంచ్ వంకాయల శిరీష - రవి, పద్మాజీవాడి సర్పంచ్ లోకోటి సుబ్బారావు, లింగంపల్లి సర్పంచ్ టేక్రియాల లావణ్య - రమేష్, కల్వరాల్ సర్పంచ్ క్యామ నరేందర్ శనివారం సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సై పుష్పరాజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా సిఐ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే అద ృష్టం మీకు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అమ ృత భూంరావు పాల్గొన్నారు.



# గాంధారి మండలంలో హత్యాయత్నం కేసు నమోదు

## పోలిటికల్ సంబంధాల్లేవని స్పష్టం చేసిన ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనపై నిందితుడు నర్సింలుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ, ఈ ఘటనకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఒకే కులానికి చెందిన నిందితుడు నర్సింలు, అతనికి వరుసకు అల్లుడైన రంజిత్ మధ్య మద్యపానం చేసిన సమయంలో మాటల తగాదా చోటుచేసుకుని, ఆవేశంలో నర్సింలు గొడ్డలితో దాడి చేశాడని తెలిపారు. ఈ ఘటనను రాజకీయ రంగు పులిమే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవి పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. సంఘటనపై అనవసరంగా సోషల్ మీడియాలో పుకార్లు, వదంతులు ప్రచారం చేయొద్దని ప్రజలను కోరారు.



సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థులు ఎంపిక

**గాంధారి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి అండర్%--%14 హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి బాల, బాలికల విభాగాలలో జరిగిన పోటీల్లో అబ్దుల్ అలియా, కాటార్య లావణ్య, బస్సి సురేఖ, గోవర్ధన్ రెడ్డి ఉత్తమ ప్రదర్శన చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. బాలికల విభాగంలో అబ్దుల్ అలియాను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు కెప్టెన్‌గా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, ఈ నెల డిసెంబర్ 28 నుంచి 29 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్%--%14 హ్యాండ్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందించారు.



# వరి నారు మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించిన అధికారులు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 27**

బిబిపేట మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో శనివారం రోజున వరి నారు మళ్లను మరియు మొక్కజొన్న పంట క్షేత్రాలను వ్యవసాయ అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈఓ రాఘవేంద్ర రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి నారు మడులలో ప్రధానంగా జింకు లోపం మరియు రెప్పల పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. చలి కారణంగా వరి నారు మొక్క ఎదుగుదల కూడా స్పందించిపోతుంది. కావున రైతు సోదరులు ఉదయం వేళలో కర్ర సహాయంతో నారు పైన ఉన్న మంచును తుడిచి



వేయాలి. జింకు లోపానికి ఒక లీటర్ నీటిలో 2%ఎత్రీ% జింకు కల కలిపి పిచికారీ చేయాలి. అలాగే రెప్పల పురుగు నివారణకు ఒక లీటర్ నీటిలో క్లోరో ఫైరీ పాస్ 25%ఎత్రీ% కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. అలాగే మొక్క జొన్న పంటలో ప్రధానంగా భాస్వరం లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. దీని లక్షణాలు ఆకుల పైన ఊదా రంగు చారలు కనిపిస్తాయి. దీని లోపం వలన మొక్కల పెరుగుదల మందగిస్తుంది. వేరు వ్యవస్థ కూడా బలహీన పడుతుంది. దీని నివారణ కు నానో డి పి ఏ లీటర్ నీటిలో 5%ఎత్రీ% చొప్పున పిచికారి చేయాలి అని ఏ ఈ ఓ రాఘవేంద్ర రైతులకు తెలియ జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏ ఈ ఓ రాఘవేంద్ర మరియు ఇస్సానగర్ రైతులు పాల్గొన్నారు.

## బిజెపి తీర్థం పుచ్చుకున్న నీలా ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు.

**రెంజల్, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో ఇటీవల ఎన్నికైనటువంటి ఉపసర్పంచ్ గైని సుభద్ర, ఏడుగురు వార్డ్ మెంబర్లు మరియు అంబేద్కర్ యువజన సంఘం యువకులు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యోగేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యాధికారిచే ఇంగ్లీష్ టీచర్ కర పుస్తకం ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 27. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు ఆంగ్ల ఉపాధ్యాయుల కొరకు ఎల్ట (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో తయారుచేయబడిన పదవతరగతి ఆంగ్ల పుస్తక కరదీపికను (హ్యాండ్ బుక్) శనివారం ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రాజు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ కరపుస్తకం ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉందని, విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, డీఎస్ఓ సిద్దరామారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ నీలం లింగం, ఎల్టా కోశాధికారి విష? వర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దశాబ్దానికి మోగనున్నబడి గంట

**- పాఠశాలతో అభివృద్ధిని ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్**



**భిక్కనూరు, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం దాదాపు దశాబ్దం తర్వాత పునః ప్రారంభానికి సిద్ధమవుతోంది. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. గ్రామ సర్పంచ్ బాల్యాల రేఖ మాట్లాడుతూ.. పాఠశాలకు పునర్వైభవాన్ని తీసుకొచ్చే దిశగా పనులను ప్రారంభించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, రాజా బాబుగౌడ్,అందే దయాకర్ రెడ్డి,గంగల భూమయ్య,తాటిపాముల లింబాద్రి, గోసూ, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 69 వ రాష్ట్ర స్థాయి అండర్ 14 గర్ల్స్ హాకీ క్రీడాకారిని బి పవిత్ర ఎంపిక

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**

69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ బాలికల అండర్ పోర్టల్ క్రీడా పోటీలు వనపర్తిలో జరిగాయి అందులో భాగంగా కేజీబీవీ కామారెడ్డి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి పవిత్ర జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ టీ లావణ్య వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రవంతి టీచింగ్ స్టాఫ్ అందరు హర్షనీయం వ్యక్తం చేశారు



# ముదేల్లి ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు

**-నిందితుడి అరెస్ట్ -ఎస్. ఐ ఆంజనేయులు**

**గాంధారి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న దాడి ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ముదేల్లి గ్రామానికి చెందిన నట్టొళ్ల నర్సింలు (40) కొత్త బైక్ కొనుగోలు చేసిన నేపథ్యంలో దావత్ ఇస్తానని వరుసకు అల్లుడైన చింతకింది రంజిత్ (20)ను ఇంటికి పిలిచాడు. ఇద్దరూ మద్యం సేవించిన అనంతరం మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో రంజిత్ అక్కడి నుంచి తన ఇంటికి వెళుతుండగా, నర్సింలు వెనుక నుంచి ఇంట్లో ఉన్న గొడ్డలితో రంజిత్ తలపై దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలైన రంజిత్‌ను ఆయన బంధువులు మొదట బాన్సువాడలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌లోని మనోరమ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రంజిత్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.గాయస్తుడి అన్న ప్రశాంత్ ఫిర్యాదు మేరకు నర్సింలుతో పాటు మరో ఇద్దరిపై, అలాగే దాడికి ప్రోత్సహించిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడు నర్సింలును ముదేల్లి వద్ద అదుపులోకి తీసుకుని, దాడికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకుని,




అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోందని, సాక్ష్యాధారాలు సేకరించిన అనంతరం మిగతా నిందితులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఈ ఘటనపై అనవసరమైన వదంతులను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**భూమి పూజ చేస్తున్న సర్పంచ్ కన్నె రాజేందర్**



**ఇందల్వాయి, డిసెంబర్ 27,( ప్రజా జ్యోతి న్యూస్):**

మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నుండి 20 లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవనమునకు శనివారం గ్రామ సర్పంచ్ కన్నె రాజేందర్ భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందరరేగా ఎందుకు సహకరించిన గౌరవ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సబ్ సెంటర్ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎక్స్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓడ్డే రాజు, వార్డు సభ్యులు, గ్రామాభివ ృద్ధి అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా...**

**-ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**






**నాగిరెడ్డిపేట్,డిసెంబర్27(ప్రజాజ్యోతి):**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన నూతన సర్పంచులు గ్రామాభివ ృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సూచించారు.శనివారం మండలంలోని రాంప్రతాప్ థియటర్ లో గెలుపొందిన సర్పంచ్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో మీరు విజయం సాధించారని,సర్పంచ్ పదవి ప్రజాసేవకు దక్కిన గొప్ప అవకాశమని,ఎవ్వరికీ భయపడకుండా గ్రామాల్లో అభివ ృద్ధిని చేపట్టాలని,ప్రజల విశ్వాసంను కోల్పోకుండా పనిచేయాలని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని సర్పంచ్ కు పాలకవర్గ సభ్యులకు సూచించారు.రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడమే నిజమైన విజయమని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామానికి సర్పంచే ప్రథమ పౌరుడని గ్రామానికి ప్రజాప్రతినిధి వచ్చిన,అధికారి వచ్చిన సర్పంచే కీలకమని,గ్రామాల అభివ ృద్ధికి చెక్ పవర్ ఉన్న ప్రజాప్రతినిధి రాష్ట్రపతి తర్వాత సర్పంచే అని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.నియోజకవర్గంలో అధికార పార్టీ గుండా,హత్యా రాజకీయాలు చేస్తుందని ఎమ్మెల్యే అనుచరుల అరాచకాలు స ృష్టిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో 50శాతం సర్పంచ్ స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకుందని,కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటారన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గెలుపుకు క ృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,నాయకులు సాయిబాబా,దుర్గారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి,మురళి,మంగలి యాదగిరి,వివిధ గ్రామాల నుంచి గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వార్డులలో పర్యటించిన నూతన పాలకవర్గం.



**మంచినీటి సౌకర్యాలపై గ్రామస్తులతో చర్చ.**

**బోధన్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి)**

ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలోని పలు వార్డులలో శనివారం ఉప సర్పంచ్ నీలం క ృష?, పంచాయతీ సెక్రటరీ సందీప్, వార్డు సభ్యులు కలిసి పర్యటించారు. గ్రామంలో మంచినీటి సరఫరా, మౌలిక వసతుల పరిస్థితిపై గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యురాలు కోడెల లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉప్పు జయరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# యువత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**ఎల్లారెడ్డి, డిసెంబర్-27(ప్రజా జ్యోతి)**

యువత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశమొల్ల అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ బలోపేతం, యువకులు రాజకీయంగా చురుకుగా పనిచేయాల్సిన అవసరంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం సమానత్వం కోసం పోరాడుతుందని, ఆ విలువలను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐవైసీ ఇంచార్జ్ అబ్బు, అజీజ్ పటేల్ జిల్లా జనరల్ సెక్రటరీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు సంతోష్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, నాయకులు నాగం శ్రీనివాస్,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేరు తండ వాసులకు అండగా ఉంటా

### రూరల్ ఏంఎల్ఏ భూపతి రెడ్డి

**ధర్పల్లి : డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**
బాండ్ పేపర్ లేదు బిండ్ పేపర్ లేదు అంతా మా ఇష్టం అంటున్న మోదిన్ సాబ్ బాయి తాండ తండావాసులు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ధర్పల్లి మండల చేరు తాండావాసుల ప్రమేయం లేకుండానే సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరి అభిప్రాయం వీలు లేకుండా చేసిన మోదీసాబాయి తండావాసులుతాండాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం రెండు కలిపి ఒక గ్రామ పంచాయతీగా నిర?యం తీసుకున్నారు అందులో భాగంగా మొదటగా మోదిన్ సాబ్ బాయ్ తండావాసులు సర్పంచ్ గా ఉంటామని రెండవసారి మీకు సర్పంచ్ పదవి ఇస్తామని బాండ్ పేపర్ పై రాసిచ్చారు ఇప్పుడు మేము మీకు సర్పంచి పదవి ఇవ్వము ఏం చేసుకుంటారో చేసుకోండి అన్నారు చేరు తండవాసులు ఈ వార్త విని కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల అబ్జర్వర్ వచ్చి విషయం తెలుసుకొని చట్ట ప్రకారం నడుస్తుంది మీరు కూడా నామినేషన్ వేయండి అని చెప్పి పోయారు అసలు విషయానికి వస్తే మా ఓట్లు సుమారు 150 ఉంటాయి వారి ఓట్లు 250 ఉంటాయి కాబట్టి దానిని ద ృష్టిలో పెట్టుకొని మాకు విలువ ఇవ్వడం లేదు మాకు నిధులు రావడం లేదు అని వారు ఎమ్మెల్యే దగ్గర మొరపెట్టుకున్నారు ఎమ్మెల్యే స్పందిస్తూ మేము మీ తాండాకు అభివ ృద్ధి



పనులు కేటాయిస్తాం మీకు న్యాయం చేస్తాను ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించి వీలైతే జిపి ని కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారని చేరు తాండా వాసులు అన్నరు
ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, గంగాధర్, అమ్రూ నాయక్, ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, తాండవాసులు పాల్గొన్నారు

# విద్యతో పాటు విలువలతో కూడిన వ్యక్తిత్వం అవసరం





### సుంకు బాలచందర్.

**బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నతంగా రాణించడంతో పాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచందర్ అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. కేవలం భవనాలు నిర్మించడం కంటే విద్యార్థులను లక్ష్యాల వైపు నడిపించడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు ఆధునిక సమాజంలో ఎలా ప్రవర్తించాలి, నడవడికలు ఎలా ఉండాలి అనే అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మంచి మార్కులు సాధించడమే కాకుండా సమాజంలో విలువలతో కూడిన జీవన విధానాన్ని అలవరచుకోవాలని అన్నారు. యువత, చిన్నారులు ఎదుర్కొనే సమస్యలు, దుష్ప్రవర్తనలు, ఆటంకాలపై అవగాహన కల్పిస్తూ, కష్టసమయాల్లో ధైర్యంగా నిలబడే విధానాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్‌కు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భోజనశాల నిర్మాణానికి రూ.8 లక్షలు అందిస్తామని సుంకు బాలచందర్ హామీ ఇచ్చారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో అభయ ఫౌండేషన్, అమెజాన్ సంస్థల సహకారంతో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, పాఠశాలకూ తల్లిదండ్రులకూ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సద్గురు సాయినాథ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగాశంకర్, మాజీ ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ.



**బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**
బోధన్ పట్టణంలోని నిజాంయ పాఠశాలలో శనివారం అబ్దుల్ ఖాదర్ జిలాని వెల్‌ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాత్రికేయ మిత్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆబిద్ ఫారోకి, సుల్తాన్ ఖాదిరి హాజరై విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు పవిత్ర ఖురాన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సనా పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, జీవితంలో లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.
అబ్దుల్ ఖాదర్ జిలాని వెల్‌ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి క ృషి చేస్తోందని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. అలాగే సమాజంలో నాలుగో స్తంభంగా నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుల క ృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాంపూర్-ఫతేనగర్-ఎల్కే ఫారం గ్రామాల ప్రజలకు ఊరట.

**తక్షణ చర్యలు చేపట్టిన రాంపూర్ నూతన సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్.**

**బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**
నవీపేట నుంచి రాంపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై చేపడుతున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా సుమారు ఏడాది కాలంగా రాకపోకలకు తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే నాగేపూర్ నుంచి రాంపూర్ ఎల్కే ఫారం వైపు వెళ్లే మార్గంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం అసంపూర?ంగా ఉండటంతో బ్రిడ్జి కింద నీరు నిలిచి, వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇదే విధంగా పకీరాబాద్ ప్రాంతంలో కొనసాగుతున్న రైల్వే పనుల కారణంగా అక్కడి మార్గంలోనూ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పరిస్థితిని గమనించిన రాంపూర్ నూతన సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ స్వయంగా సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టారు. దాని భాగంగా రాంపూర్ నుంచి నవీపేటకు వెళ్లే మార్గంలో రైల్వే బ్రిడ్జి కింద పేరుకుపోయిన మట్టిని కూలీల సహాయంతో తొలగింపజేశారు. దీంతో టన్నెల్ కింద ఏర్పడిన అడ్డంకులు తొలగిపోయి, రాంపూర్, ఫతేనగర్, ఎల్కే ఫారం గ్రామాల ప్రజలకు రాకపోకల్లో కొంత మేర వెసులుబాటు కలిగింది. సర్పంచ్ తీసుకున్న తక్షణ చర్యలపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# శంభుని గుడి ఈవోను సస్పెండ్ చేయాలి.

### ఆలయ రక్షణకు వాచ్‌మెన్ల నియామకం అవసరం.
### దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ డిమాండ్.

బోధన్ డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అత్యంత పురాతన శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల పట్టపగలే జరిగిన దొంగతనం ఘటన దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని దేవాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ పటేల్ ప్రసాద్ విమర్శించారు. ఆలయంలో జరిగిన దొంగతనం పూర్తిగా ఆలయ ఈవో నిర్లక్ష్య వైఖరి వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. ఆలయ రక్షణ, నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాల్సిన ఈవో తనకు అదనపు ఆలయాల ఛార్జ్ ఉందని చెప్పి విధుల నుంచి తప్పించుకోవడం తీవ్ర నిర్లక్ష్యానికి ఉదాహరణగా మారిందన్నారు. శంభుని గుడి చుట్టూ ఉన్న ఆలయ స్థలాన్ని అన్యమతస్తులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారని, వాటిని తొలగించాలని దేవాలయ పరిరక్షణ సమితి గత ఐదేళ్లుగా నిరంతరంగా ఉద్యమం చేస్తున్నప్పటికీ





అధికారులు స్పందించలేదని తెలిపారు. ఈ నిర్లక్ష్యమే ఆలయంలో దొంగతనానికి దారితీసిందని పేర్కొన్నారు. ఆలయ నిర్వహణలో పూర్తిగా విఫలమైన ఈవోను వెంటనే సస్పెండ్ చేసి, పూర్తిస్థాయి ఈవోను నియమించాలని సమితి డిమాండ్ చేసింది. అలాగే ఆలయానికి పగలు, రాత్రి ఇద్దరు వాచ్‌మెన్లను నియమించి నిరంతర రక్షణ కల్పించాలని కోరింది. అలాగే ఆలయ ఆవరణలో అక్రమంగా ఏర్పాటైన అన్యమతస్తుల దుకాణాలను పూర్తిగా తొలగించి దేవాలయ పవిత్రతను కాపాడాలని దేవాదాయ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిరక్షణ సమితి సభ్యులు పటేల్ ప్రసాద్, స్వామి, కిషన్, రామరాజు, నాని, రాహుల్, ప్రతాప్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.